MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 30-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ పార్టీల కసరత్తు

- రిజర్వేషన్లతో ఆశలు, నిరాశలు
- పండుగ హోరుతో ఎన్నికల రంగం మరింత వేడి
- ప్రజల తీర్పు ఎవరికి అనుకూలం?
- అమల్లోకి ఎన్నికల కోడ్...

వాజేడు, సెప్టెంబర్ 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ను ఎస్ఇసి విడుదల చేసింది. అక్టోబర్ 9 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. మొదటగా అక్టోబర్ 23, 27న రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత అక్టోబర్ 30, నవంబర్ 4, 8న మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో మండల రాజకీయ వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న కొంతమంది ఆశావహులకు రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో నిరాశ కలిగింది. అదే సమయంలో రిజర్వేషన్ లబ్ధి పొందిన వారు మాత్రం బరిలో నిలవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

2లో




## తగ్గినట్టే తగ్గి మళ్ళీ పెరుగుతున్న గోదావరి

- 163 వ జాతీయ రహదారిని ముంచెత్తిన వరద నీరు
- వరి పంటలు,మిర్చి తోటలు మునక
- రైతన్నలకు తీరని నష్టం
- పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

2లో



## తెలంగాణ డీజీపీకి బీఆర్ఎస్ కీలక సూచనలు



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నియమితులైన తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌కు బీఆర్ఎస్ టెక్ సెల్ కీలక సూచన చేసింది. కొత్తగా నియమితులైన డీజీపీ వచ్చిన మొదటి రోజే సోషల్‌మీడియా కేసుల గురించి ప్రస్తావించారని, సోషల్‌మీడియా యాక్టివిస్టులు జాగ్రత్తగా ఉండాలని పరోక్షంగా హెచ్చరించారని పేర్కొంది. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా మీదున్న భయంతో అక్రమ కేసులు పెట్టాలని పోలీసులపై ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో.. సోషల్ మీడియా కేసుల్లో అత్యుత్సాహం ప్రదర్శించొద్దు అని హైకోర్టు ఇటీవలే విడుదల చేసిన మార్గదర్శకాలు మీకొకసారి గుర్తుచేస్తున్నామని తెలిపింది.

# కమాన్పూర్–సిద్దిపల్లి రోడ్డులో బతుకమ్మ నిమజ్జన ప్రాంతం సమస్యల కూపం... మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు





**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్ సెప్టెంబర్ 29:** కమాన్పూర్ మండలకేంద్రం నుండి సిద్దిపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డులో బతుకమ్మలు నిమజ్జనం చేసే ప్రాంతం సుదీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురవుతోంది. శుభ్రతా లోపం, వీధి దీపాల స్థితి స్థానికుల్ని తీవ్ర ఇబ్బందుల్లో నెట్టేస్తోంది. ధి దీపాలు లేనందున రాత్రిపూట మహిళలకు భద్రతా సంక్షోభం ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ ప్రాంతంలో మహిళలు పెద్ద సంఖ్యలో గందరగోళంగా గుర్తైతున్నారు. అయితే నిమజ్జన ప్రాంతంలో వీధి దీపాల లేని పరిస్థితి రాత్రిపూట తీవ్ర అసౌకర్యానికి దారితీస్తోంది. చీకట్లో వెళ్లాల్సి రావడంతో మహిళలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. భద్రతా పరంగా ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త డంపింగ్.. దుర్వాసన, వ్యాధుల భయంతో ప్రజలు విసుగు నిమజ్జన స్థలానికి సమీపంలో చెత్త కుప్పలుగా పేరుకుపోతుండటంతో దుర్వాసన వ్యాపిస్తుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది తరచూ శుభ్రం చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత లోపం వల్ల పలు ప్రాంతాల్లో డెంగీ, వైరల్ జ్వరాలు వంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం.. స్పందన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు కనీస స్పందన చూపకపోవడం స్థానికులలో అసంతృప్తికి కారణమైంది. ప్రజల ఆరోగ్య హక్కులను పట్టించుకోని వ్యవస్థపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తక్షణ చర్యలపై ప్రజల డిమాండ్**

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళల భద్రత, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిమజ్జన ప్రాంతాన్ని వెలుగులమయం చేయడంతోపాటు శుభ్రంగా ఉంచాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం కల్పించకుంటే పోరాట కార్యక్రమాలకు వెనుకాడమని హెచ్చరిస్తున్నారు.



## తగ్గినట్టే తగ్గి మళ్ళీ పెరుగుతున్న గోదావరి

**వాజేడు, సెప్టెంబర్ 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్):**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలు ప్రాజెక్టుల గేట్లను ఎత్తడంతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తూ భారీగా వరద నీరు వస్తున్నందున (సమ్మక్క సాగర్ ప్రాజెక్టు) తుపాకులగూడెం బ్యారేజ్ గేట్లు ఎత్తి నీటిని వదలడంతో దిగువన గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో నీటి ప్రవాహం భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద సిడబ్ల్యూసి అంచనా ప్రకారం సోమవారం సాయంత్రానికి 17.2 మీటర్లకు చేరింది. తెలంగాణ,చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని టేకులగూడెం గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై రేగిమాగు వాగు లోలెవెల్ వంతెన రెండు రోజులుగా నీట మునిగే ఉంది. దీంతో అంతరాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను నిలిపి వేసేందుకు జాతీయ రహదారిపై బారిగేట్లు ఏర్పాటుచేసి వరద నీటిలో అటువైపు ఎవరు దాటకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే చంద్రుపట్ల క్రాస్ రోడ్డు నుండి పేరూరుకు వెళ్లే రహదారిలో మర్రివాగు లోలెవెల్ వంతెన, గుమ్మడిదొడ్డి నుండి వాజేడుకు వెళ్లే కొంగల వాగు లోలెవెల్ వంతెన, పూసూరు నుండి బొమ్మనపల్లి, ఏడ్జర్లపల్లి వెళ్లే రహదారిలో బొమ్మనపల్లి వాగు లోలెవెల్ వంతెనలు గోదావరి నీటిలో మునిగి ఆయా గ్రామాలలోని ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు, కూలీలు నాటు పడవల ద్వారా ప్రయాణిస్తున్నారు. గోదావరి వరద ఉధృతి ఇలాగే కొనసాగితే నేడు మంగళవారం ఉదయం వరకు పలు రహదారులు నీట మునిగే అవకాశం ఉంది. వరి పంటలు, మిర్చి తోటలు గోదావరి వరద నీటిలో మునగడంతో రైతన్నలకు తీరం నష్టం జరగడంతో రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. గోదావరి నది, వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## మోగిన స్థానిక ఎన్నికల నగరా

మండలంలో జడ్పీటీసీ స్థానం బీసీ జనరల్ కు రాగా ఎంపీపీ స్థానం ఎస్టీ జనరల్ కు కేటాయించడంతో పాటు ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించడంతో ప్రజలు ఎవరెవరు పోటీలో నిలబడతారో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలతో స్థానికంగా ఎవరికి పట్టం కడతారో ఆసక్తి రేపుతోంది.

**అమల్లోకి ఎన్నికల కోడ్..**

పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. మ్తొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి.

## 62వ సర్వసభ్య సమావేశం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం, 62వ సర్వసభ్య సమావేశాన్ని, సోమవారం శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం, కార్యాలయంలో 62వ సర్వసభ్య సమావేశాన్ని, సంఘం చైర్మన్ భాలం నర్సింహా అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశంలో నూతనంగా నిర్మించే పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, ఫంక్షనల్ హాల్ నిర్మాణం, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై, పాలకవర్గం తీర్మానం చేసింది. రైతు సేవా సహకార సంఘం బ్యాంకులో, ఫిక్స్ డిపాజిట్ 30 లక్షలు, బ్యాంక్ అకౌంట్లో 27 లక్షల రూపాయలు ఉన్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ యాదగిరిరావు, సీఈఓ మధు, సంఘం డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అయ్యిన బతుకమ్మ పండుగను మునుగోడు మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయము,భక్త మార్కండేయ దేవాలయము, కనదుర్గ దేవి ఆలయం తోపాటు పలు ఆలయాల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు..మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు తీరొక్క పూలతో తయారుచేసిన బతుకమ్మ ఆకట్టుకుంది..గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ మహాసర్వస్వతి దేవి గా అమ్మవారి అలంకారణ

**శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు**

**అమనగల్ క్రైమ్ మిర్రర్ :** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాసరస్వతి దేవి గా అమ్మవారు దర్శనమిచ్చారు. అయిలబోయిన గాయత్రి రామకృష్ణ దంపతులు పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కి ఆలయ అర్చకులు విజ్ఞయ్ శర్మ తో కలిసి పద్మశాలి సంఘం నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు. ఎంగలి బాలకృష్ణయ్య, కార్యదర్శి అవ్వారి శివలింగం,కోశాధికారి సత్యరాములు,యువజన సంఘం అధ్యక్షుడు. మామిడిశెట్టి రవి ప్రధాన కార్యదర్శి చెరుకు రవి గుద్దేటి మహేష్ నేత మహిళ సంఘం అధ్యక్షురాలు.అప్పం అలివేలు,పద్మశాలి సంఘం నాయకులు అప్పం శ్రీను యాదగిరి మసున గిరి మురళీధర్, ఎంగలి ప్రసాద్ శ్రీధర్ శ్రీను,మామిడిశెట్టి ప్రవీణ్ భద్రయ్య, చిలివేరి వాసు ఏలేనిరంజన్ పాలది శ్రీను,సిరందాసు గోపి శివకుమార్



రాఘవేందర్ శ్రీశైలం,అప్పం తిరుపతయ్య,అవ్వారి భిక్షపతి గోలి శ్రీను,మసున శ్రీనివాసులు, గుర్రం సురేష్,అ వ్వారి పాండు,గుజ్జరి ప్రవీణ్ శివ శ్రీను,బావాండ్ల భాస్కర్, మామిడిశెట్టి శంకరయ్య, బావాండ్ల అంజయ్య,అంకం సత్యం,వనం యాదయ్య,గుద్దేటి శివ, మహిళలు భక్తులు,పద్మశాలి సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి విఠలేశ్వర ఆలయంలో లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ దంపతుల పూజ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వర ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో యెనిమిది రోజులుగా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు సోమవారం నుండి భవాని దీక్షలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై, ప్రతి రోజు విఠలేశ్వర ఆలయంలో భవాని అమ్మవారికి ప్రత్యేక పూజ లు, హారీమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈసారి తాము 25వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, పట్టణంలోని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. దుర్గామాత దీక్షలో ఉన్న భక్తులందరికీ ప్రతి రోజు రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు. విజయదశమి రోజున వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రావణ సంహారం ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని దాదాపు పదివేల మంది ఈ రావణ సంహార కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు దండు



సంతోష్, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, సంతోష్ కుమార్, కిరణ్, రఘువీర్, త్రిశూల్, నరేష్ కుమార్, నందకిషోర్, మిరియాల సంతోష్, కిరణ్, గౌతమ్, శ్యాం కుమార్, దిలీప్, ప్రశాంత్, సోను, సంతోష్, దేవేందర్, బన్నీ, మిట్టు, రాజేశ్వర్ గౌడ్, కిషోర్, వినోద్, సంగమేష్, శ్రీధర్, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు

**భువనగిరి సెప్టెంబర్ 29(క్రైమ్ మిర్రర్):** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం సభ్యుల జనరల్ బాడీ సమావేశం జి.ఎన్.పి ఫంక్షన్ హాల్లో జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో జరగబోయే సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజల సమస్యల పైన నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇప్పటి దాకా అనాజిపురం గ్రామంలో సిపిఎం సర్పంచ్ , ఎంపిటిసి లు గ్రామ అభివృద్ధి కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశారని, మండలంలో ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దారని తెలియజేశారు. ప్రభుత్వం నుండి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకువచ్చి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలను నిర్మాణం చేయడంలో గ్రామ సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని మరో మారు గ్రామంలో సిపిఎం సర్పంచ్ ఎంపిటిసి లను రాజకీయాల కతీతంగా ప్రజలందరూ గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, మండల కార్యదర్శివర్గ



సభ్యులు ఏదునూరి మల్లేశం, సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఒకటవ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, రెండవ శాఖ కార్యదర్శి కడారి కృష్ణ , పార్టీ సభ్యులు యండి.జహంగీర్, ఎదునూరి జమ్మయ్య, గంగనబోయిన బాలనరసింహ, ముచ్చపతి బాలయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బొల్లెపల్లి స్వామి, తోటకూర మల్లేశం,బొల్లేపల్లి పరమేశ్, మైలారం శివ, బొల్లెపల్లి కిషన్,బొల్లేపల్లి ప్రవీణ్, ఎండి. ముస్తఫా, ఎండి. రఫిక్, రషీద్ గంగనబోయిన రాజు, బాలకృష్ణ, రాయపురం సురేష్, బరిగల నవీన్, పిట్టల శ్రీశైలం, మావురం కృష్ణ , బొల్లెపల్లి ప్రణయ్, గంగాధరి గణేష్ ,భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అనాధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేసిన గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**రామంతపూర్, సెప్టెంబర్ 29(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ రామంత పూర్ డాన్ బాస్కో అనాధ పిల్లల ఆశ్రమంను రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆశ్రమ ఫాదర్తో మాట్లాడటం జరిగింది. డాన్ బాస్కోలో ఉంటున్న చిన్నారులు చదువులలో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్య సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని గోపి రజక అన్నారు. ప్రతిఒక్కరు సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని చేయించాలని అన్నారు. "పే బ్యాక్ టు సొసైటీ" అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను గుర్తుచేసుకున్నారు. రజక సీనియర్ నాయకులు అద్దని కృష్ణ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాసరాజుల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆర్థిక సహకారంతో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సరస్వతి దేవిగా చిట్యాల దుర్గమ్మ

- బాల బాలికలచే సరస్వతి పూజ
- చిన్నారులకు రాత సామాగ్రి పంపిణీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. ఎనిమిదవ రోజు సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా తెలుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెరుగన్నంను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ పర్యవేక్షణలో ఆలయ ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో చిన్నారులచే అక్షరాలు దిద్దించి సరస్వతి పూజ నిర్వహించారు. ఈ పూజ ద్వారా పిల్లలు చదువులో రాణించడానికి, ఏకాగ్రత పెరగడానికి, జ్ఞాపకశక్తి మెరుగవుతుందని అర్చకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, తడక కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.





## అంకితభావ సేవలకు ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు

- కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విధి నిర్వహణలో అంకితభావం తో పని చేస్తే ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించే విశ్రాంత సమయం తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు గత కొన్ని సంవత్సరాలుగా డి ఎం హెచ్ ఓ గా విధులు నిర్వర్తించి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో కందుకూర్ డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ గీత, ఆమనగల్ డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమున, తదితరులు వెంకటేశ్వరరావు ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెమో అధికారి శ్రీనివాస్, ఏవో షఫీ, ప్రోగ్రాం అధికారి అక్రమ్, డాక్టర్ రచన, జిల్లా అధికారి వినోద్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ గూడలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** సోమవారం 29/09/2025 నాడు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని నాగర్ గూడ గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఆడపడుచులు బతుకమ్మను అనేక రకాల పువ్వులతో తయ్యారు చేసి వాటిని మధ్యలో పెట్టీ పూజలు నిర్వహించి ఆటపాటలు మరియు కోలాటాలతో బతుకమ్మ పాటలు పడుతూ అందరిని అలరించారు ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు కూడా ఉత్సాహంగా ఆడి పాడటం జరిగింది. అనంతరం బతుకమ్మను దగ్గరలోని ఈసీ వాగులో వదలడం జరిగింది. బతుకమ్మ అనగా శివుని యొక్క పత్ని అయినటువంటి పార్వతి దేవిగా భావిస్తూ బతుకమ్మను నిర్వహిస్తుంటారు. పార్వతి దేవి ఆశీస్సులు తమకు ఎల్లవేళలా ఉండాలని పసుపు కుంకుమలతో ఆయురారోగ్యాలతో తమ కుటుంబం ఎల్లవేళలా వర్ధిల్లాలని ఆడపడుచులు ఈ యొక్క బతుకమ్మ పండుగను నిర్వహించి బతుకమ్మను ఆ గంగమ్మ ఒడికి చేర్చాలనే ఉద్దేశంతో బతుకమ్మను నీటిలో వదలడం జరుగుతుంది. ఈ బతుకమ్మ వేడుకలలో ఆడపడుచులైన గుత్తి కవిత, కమ్మరి కవిత, కమ్మరి శ్రీలత, కమ్మరి వసంత, టేకులపల్లి సింధూ, వైష్ణవి, అచ్చి, చీచ్చి ఇతర మహిళలు పాల్గొన్నారు.



# అమలులోకి ఎన్నికల నియమావళి- కలెక్టర్ ఇలా త్రిపాఠి.

- సోమవారం ఎంపీటీసీ, జడ్పీటిసి, గ్రామపంచాయతీ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసి.
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించని వారిపై చర్యలు తప్పవు..



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)::** ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల ప్రకారం, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని, కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని సూచించారు. ఎన్నికల సందర్భంగా, ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు పక్కాగా పని చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పీటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు, పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా, వచ్చే సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలకు దూరంగా మంగపేట మండలం

- 14 ఏళ్లుగా ఓటుకు దూరంగా మండల ప్రజలు.




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంగపేట మండలం ఈ సారి కూడా స్థానిక ఎన్నికలకు దూరమైంది. గిరిజన,గిరిజనేతరుల రిజర్వేషన్ల వివాదం కోర్టులో ఉండడంతో ఈ సారి కూడా ఎన్నికలు నిర్వహించడం లేదని స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌లో మంగపేట ఎన్నికలకు సోమవారం ఈసీ మినహాయింపు ఇవ్వడంతో 14 ఏళ్లుగా ఓటుకు దూరంగా మండల ప్రజలకు నిరాశ ఎదురైంది. కోర్టులో కేసు నడుస్తున్నందున ఎన్నికలు నిర్వహించడం లేదని ఈసీ స్పష్టం చేసింది. వరంగల్, ఖమ్మం జిల్లాల సరిహద్దులో గోదావరి నది ఒడ్డున ఉన్న మంగపేట మండలంలో 25 గ్రామపంచాయతీలు, 14 మండల పరిషత్ ప్రాదేశిక (ఎంపీటీసీ)లు, 230 పంచాయితీ వార్డులు,39,369 మంది ఓటర్లు ఉన్న ఈ మండలం ములుగు జిల్లాలోని అతిపెద్ద మండలం. పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం 230 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ అధికారులు ఎన్నికలకు సన్నాహాలు చేశారు. మండలంలోని 23 గ్రామాలు షెడ్యూల్ గ్రామాలుగా రిజర్వ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గిరిజనేతరులు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశారు. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు 23 గ్రామాలు షెడ్యూల్ గ్రామాలుగా పరిగణించవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన,గిరిజనేతరుల మధ్య రిజర్వేషన్ల వివాదం నెలకొనడంతో గత 14 సంవత్సరాలుగా మండలంలో పంచాయతీ ఎన్నికలు జరగక ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి కుంటుపడింది.

### 2011 నుంచి అదే తంతు

2011 నుండి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. 2014లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పటికీ కోర్టు వివాదం కారణంగా గెలిచిన ఎంపీటీసీలు ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. తిరిగి 2019 జనవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పూర్తి ఏర్పాట్లు చేయగా తెల్లవారితే ఎన్నికలు జరగాల్సి ఉండగా ముందు రోజే న్యాయస్థానం నుండి ఆదేశాలు రావడంతో ఎన్నికలు నిర్వహించలేదు. ప్రస్తుతం అధికార యంత్రాంగం ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ వార్డుల విభజన పూర్తి చేసి మండలం వారిగా పోలింగ్ స్టేషన్లను ఖరారు చేయడంతో ఈసారైనా ఎన్నికలు జరుగుతాయని మండల ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూసినా సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో ఏర్పాట్లను నిలిపివేసింది. సోమవారం జారీ అయిన ఎన్నికల నోటిఫికేషన్లు కోర్టు వివాదం కారణంగా మంగపేట మండలాన్ని మినహాయింపు ఇవ్వడంతో మరోసారి పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలకు మంగపేట మండలం నోచుకోకుండా పోయింది.

# యువతి అదృశ్యం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం, వేంబావి గ్రామానికి చెందిన పంగారెక్క కృష్ణయ్య (వయసు 56) అనే వ్యక్తి తన కుమార్తె పంగారెక్క ఆదిత్య కుమారి (వయసు 19) అదృశ్యమైందని ఫిర్యాదు చేశారు. ఆదిత్య కుమారి నల్గొండలోని ఆల్ఫా కాలేజీలో నర్సింగ్ రెండవ సంవత్సరం చదువుతూ, హాస్టల్లో ఉంటోంది. దసరా సెలవుల కారణంగా సెప్టెంబర్ 26న స్వగ్రామానికి వచ్చిన ఆమె, సెప్టెంబర్ 28 ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని తండ్రి తెలిపారు. బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో బోదంగిపర్తి, నల్గొండ జిల్లాకు చెందిన అస్కా శంకరయ్య పై అనుమానం వ్యక్తం చేశారని, తన కుమార్తె ఆచూకీ కనుగొనితమకు అప్పగించవలసిందిగా అధికారులను కోరుతు న్నట్లు పంగారెక్క కృష్ణయ్య తెలిపారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి కుమార్ తెలిపారు

# శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో దుర్గామాత పూజలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులు అనంతరం ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు గౌడ్, పెద్దగోని విష్ణు గౌడ్, చిలువేరు అంజయ్య, కడారి శంకర యాదవ్, కొండ రవి, బద్దుల యాదగిరి యాదవ్, బద్దుల మల్లేష్ యాదవ్, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్లర్లను ప్రేరేపించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య


- పాక్ కు రాహుల్ మద్దతు పాలస్తీనాకు సోనియా మద్దతు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.




**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి :** లద్దాక్ లో చోటు చేసుకున్న ఘటనపై స్పందించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్ బిజెపి కలిసి లడాక్ ప్రజలపై దాడి చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలు దేశంలో అల్లర్లను విద్వేషాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ అనేది దేశభక్తులను జాతీయ వాదులను తయారు చేసే గొప్ప పరిశ్రమ అని అలాంటి సంస్థపై నిందలు వేయడం సరికాదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఉత్తరభారతం అతలాకుతలం అయితే ఆర్ఎస్ఎస్ సైనికులు చేసిన సేవలు చిరస్మరణీయమని దేశంలో ఎక్కడ జాతీయ విపత్తులు సంభవించిన ముందుండి సేవలందించే సామాజిక సేవ సంస్థపై స్వార్థ ప్రయోజనాల కోసం నిందలు వేయడం సరికాదన్నారు. గత వారం రోజులు క్రితం నేపాల్ లో జరిగిన ఘటన లాంటివి భారత్ లో కూడా జరగొచ్చు అని రాహుల్ గాంధీ ప్రకటించిన రెండు రోజులకే ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీయే కావాలని ప్రణాళిక ప్రకారం అల్లర్లను సృష్టించినట్లు అనుమానం కలుగుతుందని అన్నారు. జైలుకెళ్లిన వాంగుచుక్ ఉద్యమనేత కాదని అతనికి పాకిస్తాన్ తో సంబంధాలు ఉన్నాయని నిర్ధారణ అయ్యాకనే చట్టం తన పని తాను చేసిందని రాహుల్ గాంధీ తెలుసుకోవాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న వేళ ఆర్ఎస్ఎస్ ను బదునాం చేయడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పాకిస్థాన్ కు మద్దతుగా మాట్లాడితే సోనియా గాంధీ పాలస్తీనాకు మద్దతుగా మాట్లాడుతుండడం చూస్తే మా ఏక్ నెంబర్ బేటా దస్ నెంబర్ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.ఆసియా కప్ మ్యాచ్ ఫైనల్లో భారత్ విజయం సాధిస్తే దేశంలోని సెలెబ్రిటీలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేస్తే కనీసం రాహుల్ నోరు విప్పక పోవడం పాకిస్థాన్ పట్ల అతనికి ఉన్న ప్రేమకు నిదర్శనమని అన్నారు..

# కల్వకుర్తి కనక పరమేశ్వరి దేవి ఆలయంలో...

- వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
- 8వ రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం
- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ పురపాలక సంఘం ఛైర్మన్ లు శ్రీశైలం, సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుకతో వచ్చిన గుణం అని, ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. కల్వకుర్తి ప్రాంత ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని సందర్భంగా వారు పేర్కొన్నారు. బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గోవర్ధన్, విజయ్ గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీతారెడ్డి కుటుంబ సభ్యుల ద్వారా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి తెలిపారు. ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడు మాట ఇచ్చారు..నేడు నెరవేర్చారు

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామంలో స్థానిక రైతులకోసం రెండు లక్షల డెబ్బై వేయిల రూపాయల ఖర్చుతో బతుకమ్మ ఘాట్ వరకు వీధి దీపాలు వేయుటకు గతంలో హామీ ఇవ్వగా నేడు మంజూరు ఇచ్చి పని చేపించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ వెంగళాయిపేట తాజా మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ తిరుపతి మాజీ ఉపసర్పంచ్లు కట్ల సత్తయ్య పుల్కం జలపతి సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు కట్ల శ్రీనివాస్ కట్ల చంద్రయ్య నీరటి రాజేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దీకొండ మహేందర్ అత్తెన తిరుపతి నాయకులు నీరటి రాజకుమార్ నీలం రమేష్ బుర్ర సంపత్ కుమార్ ఒరుపుల కుమార్ రాచర్ల సుధాకర్ పుల్కం మల్లేశం అడప మారుతి సుంకే లచ్చయ్య బాదినవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు





# రాంపూర్ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామ మహిళలు తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలను అందంగా పేర్చి,గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మను పెట్టి,బతుకమ్మల చుట్టూ మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.అనంతరం గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నీటిలో వదిలారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మందడి బాల్ రెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట
## అత్యుత్తమ క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** లయన్స్ క్లబ్ జిల్లా (320%ూ%) గవర్నర్ 2024- 25 సంవత్సరానికి డాక్టర్ డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మి కన్వెక్షన్ హాల్ కర్మాంగట్ డిస్టిక్ అవార్డ్స్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 92 క్లబ్బులలో అత్యుత్తమ క్లబ్ గా నిలిచిందని క్లబ్బు పిఆర్ఓ ఎంఏ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 - 25 సంవత్సరంలో క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆయనకు ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు దక్కిందని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ వి. దామోదర్ రెడ్డి గారి వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ శిబిరాలకు అవార్డు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ మాజీ గవర్నర్ జి చెన్నకేశవరెడ్డి గారి ఆధ్వర్యంలో చేపట్టే మీల్స్ అండ్ మిల్స్ అవార్డు, ఎం జె ఎఫ్ అవార్డు,సభ్యత్వ నమోదు అవార్డు, పర్మినెంట్ ప్రాజెక్టులకు అవార్డు, బెస్ట్ లీయో క్లబ్ గా అమంగల్ నిలిచిందని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ చేపట్టిన 2024 - 25 సంవత్సరానికి గాను చేపట్టిన కార్యక్రమాలకు సహకరించిన క్లబ్బు సభ్యులకు క్లబ్బు మాజీ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి, మాజీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్, ఫస్ట్ వైస్ గవర్నర్ సురేష్ జగ్నని,సెకండ్ వైస్ గవర్నర్ శశికాంత్,లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జి చెన్నకేశవరెడ్డి,సందడి నరేందర్ రెడ్డి,జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, జిల్లా చైర్మన్ జూలూరు రమేష్, క్లబ్ సభ్యుల గుజ్జరి నరసింహ, కండె సత్యం,మిట్టపల్లి అంజయ్య, రిజియన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సమస్యలపై కవులు కలాన్ని గళాన్ని ఎక్కుపెట్టాలి

- ప్రముఖ సాహితీవేత్త నామవరపు కాంతేశ్వర్రావు
- వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై కవులు కళాకారులు తమ కలాన్ని గళాన్ని ఎక్కుపెట్టి సమాజ మార్పుకు కృషి చేయాలని ప్రముఖ సాహితీవేత్త నామవరపు కాంతేశ్వర్ రావు అన్నారు. ఆదివారం ఖమ్మం బస్ డిపో సమీపంలోని వెంకట తులసి టవర్స్ లో బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన వికాస వేదిక సాహిత్య సంస్థ నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాహిత్యకారులు ప్రముఖుల రచనలను నిరంతరం పఠిస్తూ తమ రచన శక్తికి పదును పెట్టుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాధన కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర మనది అని అన్నారు. వారి చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై స్పందించాల్సిన ఆవశ్యకత కవులపై ఉందన్నారు. వికాస వేదిక సాహిత్య సంస్థ ఎంతోమంది వెన్ను తట్టి క్రమశిక్షణతో కూడిన సాహిత్యకారులుగా తీర్చిదిద్ది మంచి మార్గదర్శనం చేస్తుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో చక్కని మన్ననలు అందుకుంటున్న నిబద్ధత గల సంస్థ వికాస వేదిక సాహిత్య సంస్థ అని పేర్కొన్నారు. వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా తమ సంస్థను జిల్లాలో అగ్రగామిగా నిలవడానికి సంస్థ సభ్యులు అభిమానుల తోడ్పటే కారణం అన్నారు. కొద్ది రోజుల్లో 10 సంవత్సరాల పండుగను పురస్కరించుకొని వర్తమాన కవుల పరిచయం ప్రముఖుల వ్యాసాలు పొందుపరుస్తూ ప్రత్యేక సంచికను తీసుకురానున్నట్టు తెలిపారు. అనంతరం నూతన కమిటీని కాంతేశ్వర రావు ప్రతిపాదించగా సత్యనారాయణ బలపరిచారు.

### వికాస వేదిక సాహిత్య సంస్థ

ఖమ్మం జిల్లా నూతన కమిటీ అధ్యక్షురాలుగా గాజుల భారతి శ్రీనివాస్ కార్యదర్శిగా తిరునగరి శ్రీనివాసరావు కోశాధికారిగా చింతమళ్ళ సునీత గౌరవాధ్యక్షులుగా తులసీదాసు ఉపాధ్యక్షులుగా మలిశెట్టి కృష్ణమూర్తి ఐలయ్య బి నాగేశ్వరరావు చిన్న హుస్సేన్ పుల్లయ్య వసంత సహాయ కార్యదర్శులు కట్టెకోల చిన్న నరసయ్య నల్ల కృష్ణ శైలజ శోభనాద్రి వీరబాబు సంగమేశ్వర్ రావు అధికార ప్రతినిధి కే కృష్ణారావు గోవిందు న్యాయ సలహాదారు సాయి శ్రీనిజ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి ప్రముఖులు సాధనాల వెంకటస్వామి నాయుడు శంకర్ రెడ్డి వెంకటకృష్ణ ఆవుల వీరభద్రం విజయరామరాజు జయ వాసు రామయ్య జహీరుద్దీన్ రాజేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.

# కేకెసి జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ నియామకం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ నియమించడం జరిగింది. అట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటీ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ...జిల్లాలో అసంఘటిత కార్మికులు అయిన హమాలీ, ఆటో మోటర్, భవన నిర్మాణ, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు జిల్లా మంత్రివర్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తుమ్మల నాగేశ్వరరావు గారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ గారి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు



# శ్రీ సరస్వతీ దేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉ త్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని పుప్పాల పుష్పనీల అన్నారు. సోమవారం సిద్దిపేట నియోజకవర్గం, నర్మెట్ట గ్రామం మున్నూరు కాపు సంఘంలో ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మ , ఖాతా లక్ష్మీ, పుప్పాల రజిత, ఆకుల భారతి, పత్యం రాణి, వెలగల భాగ్యలక్ష్మి, పుప్పాల స్వరూప, రామ రెడ్డి, గండ్లా పద్మ ,అశ్విని,అన్నపూర్ణ, జ్యోతి, మన్నెవ్వ,రేఖ తదితరులు పాల్గొన్నారు.

# మహిమాన్వితమైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కష్టాలు తొలగిపోతాయి

**కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** దుర్గామాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఎలాంటి కష్టాలైనా తొలగిపోతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి అనిల్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కమిటీ సభ్యులు భవాని ప్రసాద్, రాఘవేంద్ర, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజపడే ప్రసక్తి లేదని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో రూ. 60.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలు పెట్టామని, విజయదశమి సెలవులలో ట్రాఫిక్ తక్కువ ఉండటం వలన త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులతో కలసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత



ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సింహాచలం వరాహ లక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న శంకర్ పల్లి కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సింహాచలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని సోమవారం ఉదయం శంకర్పల్లి కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి ఫ్యామిలీ , భాస్కర్ రెడ్డి ఫ్యామిలీ ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రమైన గొప్ప స్తంభాన్ని ఆలింగణం చేసుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలోని ముత్యాలమ్మ గూడెంలో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ఆటపాటలతో తెలుగింటి ఆడపడుచులు బతుకమ్మ పాటలతో కన్నుల పండగ నిర్వహించారు రామదండు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు






# మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ సోమవారం ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షుడిగా కొండోజు పుల్లయ్య ,ప్రధాన కార్యదర్శిగా గాదరి శరణార్థి,కోశాధికారిగా నకిరేకంటి అంజయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం సీతారాములు, కే రంగారెడ్డి,అంజమ్మ, డీ సాయిలు,జీ యాదగిరిరెడ్డి,ఎన్ ఎల్లయ్య లు నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు..నూతనంగా ఎన్నిక అయిన అధ్యక్షుడు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు..ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం




**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.. సోమవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి దేవి పూజలు నిర్వహించిన పెన్నులను విద్యార్థులకు అందజేశారు. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, మొగుదాల నరసింహ, పెరుమాళ్ళ రాజీవ్,ఆలయ అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి,నాయకులు గురీజ రామచంద్రం,చాపల శ్రీను,గోసుకొండ లింగయ్య,సురిగి చలపతి,బోలుగురి నరసింహ,ఉప్పునూతల రమేష్, తిరుపాటి వెంకన్న,ఈదులకంటి కైలాసం, రెవెల్లి అంజయ్య, గ్రామ ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు..



# దుర్గాదేవి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** దుర్గామాత అమ్మవారి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అమ్మవారిని వేడుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ ఆర్య వైశ్య సంఘం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ కమిటీ నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి చైర్మన్ రామయోగి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను



జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కమిటీ సభ్యులు, వై శ్యా సంఘం అధ్యక్షులు దిలీప్ గుప్తా, నాగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, బిక్షపతి, పుల్లయ్య గుప్తా, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ లో ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలు

**ఆత్మీయంగా విజయదశమి ఉత్సవం**

**బాలానగర్, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది అని మరసనపల్లి కళ్ళి నవీన్ అన్నారు. ఇందులో పాలుపంచుకుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ బాలానగర్ బస్తీ లో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవం, ఆదివారం సాయంత్రం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవకులు పాల్గొన్నారు. సంఘ కార్య శతాబ్ది ఉత్సవంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. పూర్తి గణవేష్ తో (యూని ఫామ్) వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కళకళలాడింది. కాలనీలోని స్థానికులు, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల సభ్యులు, కాలనీ అసోసియేషన్ల సభ్యులు, దుర్గామాత మండప నిర్వాహకులు, టెంపుల్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వాహకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటారు. విజయదశమి స్ఫూర్తిని బాలానగర్ బస్తి వాసులు కుటుంబంతో సహా పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ సంభాగ్ ప్రచార ప్రముఖ్ మరసన పల్లి



కల్లి నవీన్ హాజరయ్యారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలుగా సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నది అని సోదాహరణంగా వివరించారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు. గత 15 రోజులుగా ఈ కార్యక్రమం కోసం పనిచేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర సహ కార్యవాహ సలగల రాజేంద్రప్రసాద్, బస్తీ ప్రముఖ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జ్యూవెలరీ షోరూంను ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేసిన హీరోయిన్ రితిక నాయక్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ లో మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి చేశారు. నేడు మీ మా జ్యూవెలరీ కి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి షోరూంను కెపిహెచ్బి కాలనీ లోని 3వ ఫేజ్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశం తాకుతున్న వేల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2 షో రూమ్స్ ఉండగా తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరలో వివిధ రకాల డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా కష్టం ఇది కూడా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేకత వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రామాలు చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత, నిర్వహణ కూడా సులభం అని 4 తరాలు అయిన కూడా అలానే ఉంటాయి అని వాటికి మా భరోసా అని వెల్లడించారు.